సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,1 మే 2024


# భార్య, కుమారుడు సమేతంగా వైసీపీ అభ్యర్థి గుడాల గోపి ఎన్నికల ప్రచారం





**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక 17వ వార్డు అచ్చుగట్లపాలెం నందు పాలకొల్లు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొడాలి శ్రీహరి గోపాలరావు, ఆయన భార్య మంగతాయారు, కుమారుడు సాయి ప్రతి ఇంటికి తిరిగి ఓట్లను అడిగారు, మండుటెండలో కార్యకర్తలు నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ అక్క చెల్లెలు అవ్వతాతలు పొందుతున్న వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుని 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్ర వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా గూడూరు ఉమాబాలను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మేక శేషుబాబు, చిన్నిమిల్లి గణపతి రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎడ్ల తాతాజీ, మద్ద చంద్రకళ, కర్ర జయ చరిత్ర పలువురు ప్రముఖులు నాయకులు పాల్గొన్నారు.

# డీఎస్‌సిపై తొలి సంతకం

**పోలవరం ప్రాజెక్టు, చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి**
**కొల్లేరు 3వ కాంటూరుకు కృషి**
**పామాయిల్ రైతులకు మద్దతు ధర**
**ప్రాజెక్టులు పూర్తి చేయని అసమర్థుడు జగన్**
**ఆక్వా రైతులకు యూనిట్ కు రూ.1.50 కే విద్యుత్**
**దెందులూరు ను దందాల ఊరుగా మార్చిన లండన్ బాబు**
**దెందులూరు ప్రజా గళంలో చంద్రబాబు ధ్వజం**





**దెందులూరు,మేజర్‌న్యూస్:** తాను అధికారం చేపట్టిన తక్షణమే తొలి సంతకం డి.ఎస్.సి.నియమాలకుసంబంధించినిర్ణయం తీసుకుంటామని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రజాగళం యాత్రలో భాగంగా దెందులూరులో మంగళవారం సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోలవరం ప్రాజెక్టును 28 సార్లు ప్రత్యక్షంగా సందర్శించానని 72 శాతం పనులు పూర్తి చేసి ప్రాజెక్టు నిర్మాణ పనులు పరిగెత్తించానని తెలిపారు. అనంతరం అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ ప్రాజెక్టులు పూర్తి చేయని అసమర్థుడు అని ఎద్దేవా చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే చేపట్టి అవసరమైతే రెండు చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి దెందులూరు కు సాగునీరు, తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పిస్తానన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ కు కేవలం రూ.1.50 విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. నాకు అభివృద్ధి చేయడమే తెలుసని, అరాచకాలు సృష్టించడమే జగన్ నైజం అని విమర్శించారు. బెదిరింపులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. తాను ఈరోజు మంగళవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి సిద్దార్థ నాథ్ సింగ్ తో కలిసి ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశామని తెలిపారు. తమ మేనిఫెస్టోతో సైకో మేనిఫెస్టో అడ్రస్ లేకుండా పోతుందన్నారు. సమర్థ పాలన అందించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని భరోసా ఇచ్చారు. జిల్లాలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని మీరెవరూ కేసులకు భయపడవద్దని, మనం అధికారం చేపట్టగానే డి తో సహా చెల్లిద్దాం అని తెలిపారు. కేసుల నుండి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జగన్ నాటి ఎన్నికల సందర్భంగా మద్యపానం పై నిషేధం విధిస్తానని హామీ ఇచ్చి మహిళలను మోసగించి జే బ్రాండ్ పేరుతో ఆడబిడ్డల మంగళసూత్రాలు తెంచాడని ఆవేదన వ్యక్తం చేశారు. భూ హక్కు చట్టాన్ని ప్రవేశపెట్టి ఆన్ లైన్‌లో ప్రజల ఆస్తులు కైవసం చేసుకోవడానికి సరికొత్త మార్గం ఎంచుకున్నాడని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.1500 చొప్పున సంవత్సరానికి రూ.18 వేలు ఇస్తామని తెలిపారు. ఇటువంటి ఆంక్షలు లేకుండా కుటుంబంలో పిల్లలందరినీ చదివిస్తానని ఆమె ఇచ్చారు. తాను అధికారంలో ఉన్నదా దీపం పథకం ప్రవేశపెడితే ఆ దీపాన్ని ఆర్పి వేసిన ఘనుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను సమగ్రమైన ప్రణాళిక రూపొందించానని పేద ప్రజల ఆదాయాన్ని పెంచి ఖర్చులు తగ్గిస్తానన్నారు. అన్ని రంగాలు సంక్షోభంలో ఉన్నాయని, తాను సంపద సృష్టించి వచ్చే ఆదాయాన్ని పేద ప్రజలకు పంచుతానన్నారు. పామాయిల్ రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తానని తెలిపారు. ప్రశాంతంగా ఉండే దెందులూరును లండన్ బాబు దందాల ఊరుగా మార్చారని ఎద్దేవా చేశారు. ఐటీ చదువుకున్న విద్యావంతుడు అయి ఉండి ఐటీ కంపెనీలు తేకుండా పేకాట కంపెనీలు తెచ్చాడని ఆరోపించారు. పోలవరం మట్టిని యదేచ్ఛగా అమ్ముకుని ప్రశ్నించే వారిపై భౌతిక దాడులకు పాల్పడిన లండన్ బాబు అబ్బయ్య చౌదరిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టిన తర్వాత లేకుండా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి కొల్లేరు కాంటూరును 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు ఉదయించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్డీఏ కూటమి దెందులూరు నియోజకవర్గం అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ తన నియోజకవర్గం సగభాగం మెట్ట ప్రాంతం, మిగిలినది మైదాన ప్రాంతంగా ఉందని తాగునీరుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. కృష్ణ కెనాల్ నుండి వ్యర్థాలు కలవడంతో మలినమైన నీరుని ప్రజలు తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని పట్టిసీమ ద్వారా తాగునీరు సాగునీరు నియోజకవర్గానికి అందించాలని విజ్ఞప్తి చేశారు.
ఇప్పటికే గ్రీన్ కంపెనీ స్థాపనకు యాజమాన్యంతో సంప్రదింపులు చేశానని రెండు నెలల లోపు కంపెనీని పార్లమెంటు పరిధిలో స్థాపించి యువతకు 2,800 ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తనను, చింతమనేని ప్రభాకర్ ను సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ బహిరంగ సభలో ఎన్.డి.ఎ. కూటమి నాయకులు, భారి సంఖ్యలోప్రజలు పాల్గొన్నారు. ఈ సభలో ఏలూరు టిడిపి అభ్యర్థి బడేటి చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి విజయానికి ప్రతి బిజెపి కార్యకర్త కృషి చేయాలి

కేంద్రంలో మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ

- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి




**ఏలూరు, మేజర్‌న్యూస్ :** ఎన్‌డిఏ కూటమి విజయానికి ప్రతి ఒక్క బిజెపి కార్యకర్త కృషి చేయాలి అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు.
మంగళవారం సాయంత్రం జిల్లా బిజెపి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో గారపాటి చౌదరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం మాజీ సొసైటీ ప్రెసిడెంట్ విజ్జు కృష్ణమూర్తి తోపాటు విజ్జు సత్యనారాయణ, బండారు శ్రీనివాసరావు తదితరులు బిజెపిలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువా వేసి గారపాటి చౌదరి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని, రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమిదే అధికారమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షులు పారేపల్లి సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉండవల్లి వెంకట్రావు, జంగా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

కార్యాచరణను ఎన్నికల పరిశీలకులకు వివరించిన జిల్లా కలెక్టర్ ..



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత కోసంజిల్లాయంత్రాంగంచేపడుతున్న కార్యక్రమాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్నవెంకటేష్ ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులకువివరించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరం లో జిల్లాకు నియమింపబడిన సాధారణ పరిశీలకులు డా.కృష్ణకాంత్ పాఠక్, ఎస్ ఎ రామన్, వ్యయ పరిశీలకులు షేరింగ్ జోర్డాన్ భూటియా, పి .కీర్తి నారాయణ్, మెప్రమ్ గౌరవ్ మధుకర్ లతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని7 నియోజక వర్గాలకు సంబంధించి పలు విభాగాలకు సంబందించి నోడల్ అధికారులు, 7 నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల పర్యేక్షణలో అన్నిఏర్పాట్లుసజావుగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు 2108 పివోలు, 2129 ఎపివోలు, 8243 ఇతర పోలింగ్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూంఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామనివివరించారు.కౌంటింగ్ ప్రక్రియ కు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామ న్నారు.ఎంసిసి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎంల నిర్వహణ,పోస్టల్‌బ్యాలెట్‌లనిర్వహణ, ఎంసి ఎంసి తదితర అంశాలకునోడల్‌ఆఫీసర్లను కేటాయించా మని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మరియు విడుదల చేసిన డబ్బు, మద్యం తదితర అంశాలపై ఆయన వివరించారు. వేసవిని దృష్టిలో వుంచుకొనిపోలింగ్‌కేంద్రాలవద్ద త్రాగునీటి సౌకర్యంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.అదేవిధంగాఎఎన్ఎం,ఆశా కార్యకర్తల తో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమేరాలతో ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందన్నారు.వృద్ధులు,గర్భిణీలు,బాలింతలు, దివ్యాంగులు,లైన్లో వేచివుండకుండానేరుగా ఓటువేసేం దుకు అవసరమైనఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనానియమావళి ఉల్లంఘనలను నియంత్రించేం దుకు ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్‌టి, విఎస్‌టి,బృందాలతో పాటు అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టాస్క్ పోర్స్ టీమ్ ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. చెక్ పోస్టుల వద్ద మరింత నిఘా పెంచాలన్నారు.జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో సజావుగా,పారదర్శకంగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాగా జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికలకుకేటాయించిన సిబ్బంది పనితీరు ఉత్సాహకరంగా, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతం చేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు.
సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పవన్‌ను విమర్శించే స్థాయి మీది కాదు

నోరు జారి మాట్లాడితే మీకు సంబంధించిన విషయాలన్నీ బయట పెడతా

- కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఆగ్రహం




**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అధికార పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తమ నాయకుడిని అని స్థాయి మీది కాదు మీ పక్కన ఉంటే మంచివారు వేరే పక్కకు వెళితే చెడ్డవారు అనే మాట్లాడే మీరు పవన్ గురించి మాట్లాడారు అర్హత లేదని పరుష పదజాలంతో దూషించారు. మర్డర్ చేసిన వాళ్లను పక్కన పెట్టుకొని మీలాగా మేము తిరగడం లేదు పార్టీలోకి ఎవరొచ్చినా ఆహ్వానిస్తున్నాము. అందులో కొందరు మీ పక్కన ఇప్పటివరకు తిరిగారు కదా అప్పుడు మంచి వారు అయితే ఇప్పుడు చెడ్డవారైపోయారా అని ప్రశ్నించారు. అలంపురంలో ఉన్న గెస్ట్ హౌస్ గురించి నాకు ఎలా సంక్రమించింది అనే విషయంపై ఏ గుడిలోనైనా చర్చకు సిద్ధం నా కష్టాలు ఎంతో నేను నిర్మించాను. నేను ఏ వంతెనను నిర్మించే క్రమంలో ఇల్లు కట్టలేదు గెస్ట్ హౌస్ కట్టలేదు. నేను చర్చకి సిద్ధంగా ఉన్నాను. కాపు సంక్షేమ నాయకుడు అంటూ ముద్రగడ పద్మనాభం. ఈరోజు మీరు వెనకేసుకొస్తున్నారు కానీ ముద్రగడ మాట విని ఎందరో యువకులు కంచాలు చెంచాలతో రోడ్లు ఎక్కారు అప్పుడు మీరు ఎక్కడ ఉన్నారు. ఈరోజు మీ కండువా కప్పుకోగానే కాపుల కు న్యాయం,ద్రోహం అంటున్నారు. మీరు ఇదే రీతిగా పరుష పదజాలాలతో మాట్లాడుతూ పోతే ఇంతకంటే గట్టిగా మాట్లాడవలసి వస్తుంది. రాజకీయాలు చేయండి కానీ అన్యాయంగా అక్రమంగా అపవాదులు వేస్తే క్షమించేది లేదంటూ ఘాటుగా స్పందించారు. పాలూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పలువురు గుప్తంగా ఆ స్థలాన్ని కొనుక్కొని మేము నిర్మించుకున్నాం నేను భాగస్వామ్ని మాకు వేరే అప్పనంగా వచ్చింది గానీ వేరే టాక్స్ ల రూపంలో వచ్చింది కానీ కాదు దీనిపై ఎప్పుడు ఎక్కడ చర్చ పెట్టినా దానికి సిద్ధంగా ఉన్నామంటూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తోట గోపి, రామిశెట్టి సురేష్, సబ్జా సుబ్రహ్మణ్యం, పలువురు జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల కోసం చంద్రన్న మహా శక్తి ఎంతో ప్రయోజనకరం


టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ రోషన్ కుమార్, విజయ



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం టౌన్ నందు ఏర్పాటు చేసిన మహిళలకు మహాశక్తి పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగ రోషన్ కుమార్ తో పాటు ఆయన సతీమణి విజయ సొంగ హాజరయ్యారు. సొంగరోషన్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్రం లో స్త్రీలకు గౌరవం, విలువ ఇచ్చి వారికి మహిళా సాధికారత పెంపొందించేవిధంగా అన్నీ విధాలుగా సహకారం అందించే వ్యక్తి చంద్రబాబు నాయుడని అన్నారు.స్త్రీ శక్తికి... ఆదిశక్తికి ఉన్నంత శక్తి ఉందని మీలో ఉన్న శక్తిని వెలికి తీసి మీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అన్నారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన విజయ సొంగ మాట్లాడుతూ..మహాశక్తి పథకం గురించి వివరిస్తూ మహిళలంతా చంద్రబాబుని ముఖ్యమంత్రి ని చేసి మహిళా సాధికారతను అభివృద్ధి చేసుకుందాం అని, ఎంపీగాపుట్టామహేష్‌ని, ఎమ్మెల్యేగా సొంగ రోషన్ ని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ,జనసేన,బీజేపీ ముఖ్యనాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓడిపోయిన తరువాత ప్రజలను పట్టించుకున్నారా?

**ఎవరిని తాట తీస్తా అన్నావో**
**వారే ఇప్పుడు దేవుళ్లా?**
**- మీ అభ్యర్థి గెస్ట్ హౌస్**
**ఎలా వచ్చిందో తెలుసా?**
**నాకు టాక్స్ కట్టిన వాడెవడో చెప్పండి :**
**ధ్వజమెత్తిన 'కొట్టు'**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**వైసీపీక్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోమవారం తాడేపల్లిగూడెం బహిరంగ సభలో నాగురించి తెలుసో తెలియదో తెలీదు కానీ పక్కన ఇద్దరు బోకులను పెట్టుకుని వారు రాసిచ్చింది చదివారు. పవన్ మీరు ఒకటితెలుసుకోవాలి.ఎవరిగురించి అయినామాట్లా డేటప్పుడు తెలుసుకుని మాట్లాడాలి. ఎవరి తాట తీస్తా అన్నారో వాళ్లే ఇప్పుడు మీకు దేవుళ్ళు. అంతా డబ్బు మహత్యం. నేను 7సార్లు ఎమ్మెల్యే గా పోటీ చేసా. నేను ఓడిపోయిన కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నా. పవన్ ఓడిపోయినతరువాతఒక్కసారైనాప్రజలను పట్టించుకు న్నారా. మీ అభ్యర్థి గెస్ట్ హౌస్ ఏ టాక్స్ రూపంలో వచ్చిందో అడగండి. మీ అభ్యర్థి వెనుక చేరిన వారు అంతా ఎవరో తెలుసా. మర్డర్లు, మోసాలు, రౌడీయిజం చేసిన వారు. మీ వారి గురించి తెలుసుకోండి ముందు. పవన్ తెలిసి తెలియని మాటలు మాట్లాడకూడదు. 70ఏళ్ల దేవాదాయ శాఖలో జరగని గొప్ప పనులు నా హయాంలో చేసాను. రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం మే 2023లో 8ఆగమాలతో గొప్ప మహాయజ్ఞం చేసాం. శ్రీశైలంలో కుంభాభిషేకంగురించి అబద్ధాలు మాట్లాడవు. నిజానిజాలు తెలీకుండా ఆ పరమేశ్వరుడు మహాకుంభాభిషేకం గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడవు. తగిన ఫలితం అనుభవిస్తావు. టీటీడీ దర్శనం టికెట్ లు అమ్ముకున్నానని అబద్ధాలు మాట్లాడవు. దేవాదాయ ఆస్తుల పరిరక్షణ కోసం చిత్తశు ద్ధితో పనిచేసివేలఎకరాలుకాపాడటంజరిగింది. భగవంతు డు గురించి అబద్ధాలు మాట్లాడితే భస్మమైపోయేది నువ్వే. డబ్బుల కోసం పార్టీ పెట్టిన వ్యక్తి, ఆంధ్రుల గౌరవాన్ని, కాపుల గౌరవాన్ని మంటకలిపిన వ్యక్తి పవన్ కళ్యాణ్. నా గురించి అనవసరంగా మాట్లాడేవాడు పవన్. ఎవడు నాకు టాక్స్ కట్టాడో తీసుకురా నా దగ్గరకు. నీ ప్రక్కన ఉన్న వాళ్లు చెప్పిన అబద్దాలు అది కరెక్టే నా కాదా అని తెలీకుండా మాట్లాడతావా? నా గురించి తెలియాలంటే మీ అన్న చిరంజీవిని అడుగుచెప్తారునీకు. కేంద్రం తీసుకొచ్చిన చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి అపాదించడం పవన్‌కె చెల్లింది. విషయ పరిజ్ఞానంలేకుండాపవన్ మాట్లాడుతున్నాడు అని కొట్టు సత్యనారాయణ అన్నారు.

**కాపు కులాన్ని చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన పవన్ ..వడ్డీ రఘురాం నాయుడు**

ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ 60,70 సీట్లు పోటీ చేయాల్సిన పవన్ కు చంద్రబాబు 20 సీట్లకు పరిమితం చేసి అందులో కూడా టీడీపీ వారికే ఇచ్చేలా చేశారు. ఇది సిగ్గుచేటు అని అన్నారు. తాడేపల్లిగూడెంలో మీ అభ్యర్థి బాహుబలి అయితే ఆ కట్టప్ప ఎవరో కూడా చెప్పాలన్నారు. ముద్రగడ కుటుంబాన్ని అవమానిస్తే మీకు తెలీదేమో అనుకున్నా. కానీ నిన్న కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని మీరే అంత దారుణంగా మాట్లాడడం చూస్తే మీ స్థితి ఏంటో తేటతెల్లంఅయింది. నీకు కాపు సామాజిక వర్గం పై ఉన్న ద్వేషంపైకితెలిసింది. చంద్రబాబు దమ్ముంటే పవన్ ను రెండేళ్లు ముఖ్య మంత్రి చేస్తా అని చెప్పమను వారు చెప్పే స్థితిలో లేరు. పవన్ ను ఏదైనా ప్రశ్నించాలి అంటే సిగ్గు వేస్తోంది. కాపు కులాన్ని చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన పవన్ కళ్యాణ్ దయచేసి కాపు కులాన్ని దిగజారిపోయేలా చేయొద్దు. ఆక్వా రంగం గురించి ఏ మాత్రం అవగాహన లేకుండా పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నాడు. ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి ది. ఈ నాలుగేళ్ళలో రెండు సార్లు బెస్ట్ మెరైన్ అవార్డు పొందిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండుసార్లు పెరిగితే తగ్గేలా చర్యలు తీసుకున్నాము, కరెంట్ సబ్సిడీ అయిదు రూపాయలుపెంచేసారంటూఅవాస్తవాలు మాట్లాడుతు న్నావు. మూడవ ఆక్వా యూనివర్సిటీ నరసాపురంలో ఏర్పాటు చేస్తున్నారు సీఎం. 14 ఏళ్ల ముఖ్యమంత్రి చేసిన చంద్రబాబుకి కనీసం అప్పడా తీసుకురావాలన్న ఆలోచనేరాలేదు. 2014 నుంచి 19 వరకు ప్రశ్నిస్తాను గుడ్డలూడ తీస్తానని చెప్పిన నువ్వు రెండు పార్టీలవారి గుడ్డలు వేసుకుని తిరుగుతున్నావు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండుమోగులు నాగు, ముప్పిడి సంపత్తు పలువురు నాయకులు పాల్గొన్నారు.


**Format C-1**

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No.536of2011(Public Interest Foundation & Ors.Vs.Union of India &Anr.)

Name and address of candidate: **GUDALA SRI HARI GOPALA RAO alias GOPI, S/O SIMHACHALAM, H.NO. 2-22A, ST.MARY'S SCHOOL, CHURCH ROAD, YV GARUVU, PALACOLE, W.G. DISTRICT, A.P.**
Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of Election: **LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH**
*Name of Constituency: **57- PALACOLE CONSTITUENCY**

I **GUDALA SRI HARI GOPALA RAO** alias **GOPI** a candidate for the above mentioned election, declare For public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

(B) Details about cases of conviction for criminal offences

| Sl.No. | Name of Court & date(s) of order(s) | Description of office(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | Special Judicial II Class Magistrate Court Bhimavaram (W.G. Dist.) | STC No. 177/2021, in Crime No. 8/2021 U/s APG-9 (1) Act , Case is convicted on 13-08-2022 and imposed fine of Rs.300/- | Only fine of Rs.300/- |

## మత్స్యకారుల సంక్షేమమే కూటమి ధ్యేయం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం జంగం పాడు, రాజులు కొట్టాడా గ్రామాలలో అగ్నికుల క్షత్రియులతో కలిసిఇంటింట ప్రచారం నిర్వహించి ఎన్డీఏ కూటమి ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మత్స్యకారులకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరే విధంగా మేనిఫెస్టోలో అనేక కార్యక్రమాలు రూపొందించారని తద్వారా మత్స్యకారులు జీవితాల్లో వెలుగులు రాబోతున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం , అగ్నికుల క్షత్రియ నాయకుల కొల్లాటి మహారాజు, మోకా వెంకటేశ్వరరావు, కొల్లాటి గోపాల రాజు, తిరుమల శెట్టి మణి బాబు, తిరుమణి భీమరాజు, తిరుమణి ప్రసాద్, కొల్లాటి కిషోర్, పొన్నమండ పెంటయ్య, నడకుదుటి వీరబాబు, ఒడుగు నాగరాజు, కోపనాతి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని అన్నారు.మండలం లోని పి.కన్నపురం పంచాయతీ దాడవల్లి లో ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకట రాజు, సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.ద్వారకా తిరుమల మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్య,మండల బిసి నాయకులు,మట్టపర్తి రూపేష్ కుమార్,పి.కన్నాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు కూరపాటి రమేష్, కొడుదుల నారాయణ, శ్యామ్, వీరమల్ల సత్యనారాయ,పలివేల రామకృష్ణ,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అవినీతి సామ్రాజ్యానికి అధినేత శ్రీ రంగనాథరాజు

### నరసాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మ తీవ్ర ధ్వజం



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఈఆచంట శాసనసభ్యుడు గురించి మాట్లాడాలంటే చాలా ఉంది పెద్దమనిషి ముసుగులో అవినీతి సామ్రాజ్యానికి అధినేత శ్రీ రంగనాథరాజు చేసేవన్నీ అవినీతి దందాలు చెప్పేవన్నీ శ్రీరంగనీతులు అంటూ నరసాపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మ తీవ్రంగా ధ్వజమెత్తారు. సిద్ధాంతం నుంచి ఆచంట అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణతో కలిపి మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు తొలిత సిద్ధాంతం ఇసుక ర్యాంపు రోడ్డు సెంటర్లోనూ, పెనుగొండ మార్టేరు ఆ సెంటర్లలో శ్రీనివాస్ వర్మ పితాని సత్యనారాయణ ప్రసంగించారు.నీకులాడబ్బు, తాత ముత్తాతలతో రాజకీయ వారసత్వంతో రాజకీయాల్లోకి రాలేదు 34 సంవత్సరాలుగా విద్యార్థి యువజన సంఘాల్లో పనిచేసే వారి హక్కుల కోసం పోరాటం చేసిన వ్యక్తిని నేను అంటూ నీలాగా డబ్బు బ్లాక్మెయిలింగ్ నాయకుడు ని మాత్రం కాదని హెచ్చరించారు సత్తన్న (పితాని సత్యనారాయణ) కు పెద్ద తమ్ముడుగా జూన్ 4వ తేదీ తర్వాత తాడేపల్లిగూడెం, ఆచంట నుండి జిల్లా సరిహద్దుల నుంచి తరిమి వేస్తానని హెచ్చరించారు.ఈ శాసనసభ్యుడికి ఆప్యాయంగా మాట్లాడటం తెలవదు, మనిషిని మనిషిగా చూడడు మీసాలు మెలివేసి కళ్ళు కన్నెర్ర చేసి, సామాన్యులు ఆ వచ్చింది చూస్తున్న మాట్లాడుతున్న అస హించుకునేలా వ్యవహరించే వ్యక్తివి నువ్వు అని తీవ్రంగా ఆరోపించారు.భారతీయవిద్యా భవన్ సొమ్ము కోట్లాది రూపాయలు లూటీ చేసిన వ్యక్తి విద్యాసంస్థల సొమ్మును బొక్కేసిన వ్యక్తి రంగరాజని ఆరోపించారు.జిల్లాలో రైస్ మిల్లర్ల ఆస్తులను కూడా రంగరాజు దోసుకున్నాడని తీవ్ర ఆరోపణ చేశారు.ఇటువంటి వ్యక్తి ఆచంట నియోజవర్గానికి అవసరమా?అని ప్రశ్నించారు అటువంటి వ్యక్తి పోటీలో ఉంటే మిమ్మల్ని మీరు అవమానపరుచుకున్నట్లేనని ఎద్దేవా చేశారుఆచంట నియోజవర్గ ప్రజలందరూ ఇటువంటి అహంకార పూరిత వ్యక్తిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.కాబోయే ఉపముఖ్యమంత్రి పితాని సత్యనారాయణ గారితో ప్రచారంలో పాల్గొన అదృష్టమని శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి సొంత ముద్ర వేసుకున్న సన్నాసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంటూ విరుచుకుపడ్డారు ఇటువంటి వారందరూ జూన్ నాలుగో వ తేదీ తర్వాత శంకరగిరి మాన్యాలు పడతారని జోష్యం చెప్పారు. ఈ నియోజవర్గం ఎన్నికలు ప్రచారం పూర్తయ్యే సాయంత్రానికి పెద్దమనిషి ముసుగులో ఉన్న రంగనాథ రాజు బాగోతాలన్నీ బయట పెడతానని హెచ్చరిక చేసారుఆచంటనియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ విద్యా భవన్ అవినీతి మహారాజు రంగనాథరాజు అని ధ్వజమెత్తారు జిల్లాలో రైతులు అందరినుంచీ అక్రమంగా ధాన్యం దోపిడీకి పాల్పడ్డాడని విమర్శించారు చనిపోయిన రైస్ మిల్లర్లు ఏడాదితర్వాత బతికి వచ్చి బతికి ఉన్నట్లు అఫిడవిట్ తయారుచేసి యిచ్చినఘనుడు రంగరాజని విమర్శించారు. అవినీతి,అక్రమాలకు ఆచంట నియోజకవర్గం కేరాఫ్ అడ్రస్ గా మార్చేసిన ఘనుడని విమర్శించారు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఓ రామాలయానికి 10 లక్షలు విరాళం ఇస్తానంటూ ఆలయం వద్దకు వెళ్లి హామీ ఇవ్వడం అని మోసపూరిత నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. సామాన్యుల గోడు వినే ఓపిక లేని ఎమ్మెల్యే మీకు అవసరమా అని పితాని ప్రశ్నించారు. కూటమి అభ్యర్థులందరినీ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు,


వీరి వెంటఆచంట నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు, రాజస్థాన్ రాష్ట్ర బిజెపి కార్యదర్శి, ఉదయపూర్ శాసనసభ్యుడు కులదీప్,ఏపీ బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక వెంకట సత్యనారాయణ, బిజెపి పరిశీలకుడు కే శ్రీనివాస్, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, ఆచంట నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కే హెచ్ వి ప్రసాద్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బోడపాటి దుర్గాప్రసాద్, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పి వి ఎస్ వర్మ, బిజెపి జిల్లా కార్యదర్శి కోమటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 63 మంది వాలంటీర్లు రాజీనామా

### ఎంపీడీవో యంవి రమణారావు

**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోనివై యస్ పాలెం,దర్బరేవు,సరిపల్లి,లక్ష్మనేశ్వరంతదితర గ్రామాలకు చెందిన63 మందివాలంటీర్లురాజీనామా చేసినట్లు ఎంపీడీవో ఎంవి రమణారావు తెలిపారు. వ్యక్తిగత కారణాలతో మంగళవారం వీరంతా రాజీనామాలు సమర్పించినట్లు సంబంధిత కార్యదర్శులతో విచారణ అనంతరం రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చిదంబరం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నరసాపురం కి చెందిన సినియర్ న్యాయవాది కె.చిదంబరం ఎన్నికయ్యారు.నరసాపురం బార్ అసోసియేషన్ నుండి హైకోర్టు న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి మంచి పేరు తెచ్చుకుని ప్రస్తుతం కె చిదంబరం సీనియర్ న్యాయవాదిగా బార్ కౌన్సిల్ సభ్యునిగా మూడుసార్లు ఎన్నికయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలకు త్రిముఖ పోటీలో కే చిదంబరం అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.వారికి నరసాపురం బార్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్‌న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయవాద గుమ్మస్తాలు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారులు శుభాకాంక్షలు తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ అభినందన



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ప్రతి విద్యార్థి ఎంతటి కష్టమైన విద్యనైనా ఇష్టంతో చదివితే ఆశించిన స్థాయిని చేరుకుంటారని యూటీఎఫ్ పెదవేగి మండలశాఖ అధ్యక్షుడు టి.ఎడ్వర్డు అన్నారు. పెదవేగి మండలంలోని 12ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఆయా పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులను యూటిఎఫ్ పెదవేగి మండలశాఖ ఆధ్వర్యంలో జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. మంగళవారం ఈ సందర్భంగా ఎడ్వర్డు మాట్లాడుతూ విద్య ఉన్నతమైన భవిష్యత్తు అందిస్తుందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులు మరింత మెరుగైన జీవితాన్ని అందుకోవడానికి అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి జీవితాన్ని ఉన్నతం గా మల్చుకోవడానికి మరింతగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు తేరా ప్రభాకరరావు, పొలిరెడ్డి, వెంకటరమణ, మేకా లక్ష్మీనారాయణ, మోహనరావు, నరేంద్ర, నాగరాజు, కుమార్, స్వామి, త్రినాథ్. బి.వెంకటేశ్వరరావు, రెహీమాన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దర్బరేవులో కొత్తపల్లి, బండారు ప్రచారం



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని దర్బరేవు గ్రామంలో మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మంగళవారం ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అరాచకాలు పెరగాయని, మరొకసారిఅధికారం ఇస్తే ఈ రాష్ట్రం బీహార్ల తయారవుతుందని ఉమ్మడి అభ్యర్థులైన బొమ్మిడి నాయకర్, శ్రీనివాస్ వర్మలను గెలిపించాలని కోరారు. అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామంలో పలువురు జనసేన పార్టీలోచేరారు.

## ఉమ్మడి అభ్యర్థుల విజయం కోరుతూ నాయుడు విస్తృత ప్రచారం



**నర్సాపురం, మేజర్ న్యూస్:** పట్టణంలోని రెండు, మూడు వార్డులలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎన్డీఏ అధికారంలోకి రాగానే వృద్ధులు వేతంతుల పెన్షన్ 4వేలు అందిస్తామని, వికలాంగులకు 6వేలు ఇస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడుపవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని, బొమ్మిడి నాయకర్, వర్మలను గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలనుమోసం చేసి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేసిందని, దీని ఫలితంగా రాష్ట్రంలోని యువత వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే వార్డులలో అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఆయన సతీమణి సునీత, మరదలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు ప్రాధాన్యత చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలో దోమల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. మంగళ వారం మున్సిపల్ సాధారణ సమావేశం ప్రారంభమైంది. కో ఆప్షన్ సభ్యులు వైకేఎస్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని, ప్రత్యేక తీర్మానం ద్వారా కుక్కలను నిర్మూలించాలని కోరారు. కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు సమాధానం చెబుతూ సుప్రీంకోర్టు కుక్కల నిర్మూలనకు సంబంధించి తీర్పు ఉన్నదని, దానికి లోబడినిర్ణయం తీసుకుందామని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టడంతో పాటు, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ వేసవిదృష్ట తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. మరో కౌన్సిలర్ కావలి రామ సీత మాట్లాడుతూ దోమలు ఎక్కువగా ఉన్నాయని చర్యలు చేపట్టాలని కోరారు. పలువురు కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రశ్నలకు చైర్పర్సన్ సమాధానం చెబుతూ ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున ఎటువంటి నిర్ణయాలుచేయకూడదని, సభ్యులు లేవనెత్తిన పారిశుధ్య, దోమల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ డి ఈ, ఏ ఈ లు సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.

# లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు

### ఆర్డీవో అచ్యుత అంబరీష్



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన, ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ హెచ్చరించారు.మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో పిసిపిఎన్ డిటి యాక్ట్ కమిటి సమావేశం ఆర్డీవో ఎం.అచ్యుత అంబారీష్ అధ్యక్షతన సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ చేయు సామర్థ్యం ఉన్న ఏ యంత్ర పరికరాలను సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. సంబంధిత గర్భిణీకి గాని, ఆమె బంధువులకు గానీ పుట్టబోయే బిడ్డ లింగ వివరాలను వెల్లడించరాదని స్పష్టం చేశారు. నిబంధనలు మొదటి సారి ఉల్లంఘించిన వైద్యులు, నిపుణులు, ఇతరులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష,పదివేల రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. అదే విధమైన ఉల్లంఘనకు పాల్పడే వారికి యాభై వేల రూపాయల జరిమానాతోబాటు ఐదేళ్ల జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసి వివరాలు చెప్పమని అడిగిన, అడగమని ప్రోత్సహించిన చెప్పిన వారికి మొదటి తప్పుకు చట్టప్రకారం 3 సం.లు జైలు శిక్ష, 50 వేలు జరిమానా విధించడం జరుగు తుందని, మరల ఇదే నేరం చేసినట్లైతే 5సం.లుజైలుశిక్ష,లక్ష రూపాయల జరిమానా విధించబడు తుందని అన్నారు. వైద్యులుపై ఈ నేరాన్ని చేసినట్లు రుజువైతే వారి వైద్య పట్టా భారత వైద్య మండలి నందు మొదటి తప్పుకు 5 సం.లు నిలిపివేయబడుతుందని,అదేతప్పుమరలాచేసినట్లయితే పూర్తిగాసర్టిఫికెట్ రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అబార్షన్స్ ఎక్కువగా జరుగుతున్న ప్రైవేట్ హాస్పిటల్ గుర్తించి వాటిపై సమగ్ర విశ్లేషణ రిపోర్టు అందించాలని కోరారు. లింగ నిర్ధారణ కార్యక్రమాలకు పాల్పడుతున్న స్కానింగ్ కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్లు నిర్వహించ రాదని స్కానింగ్ సెంటర్ల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి నిబంధనలు అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వివాహ వయస్సు పై గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి బాల్యవివాహాలను అరికట్టాలని ఆర్డీవో ఎం అచ్యుత అంబారీష్ తెలియజేశారు. సమీక్ష సమావేశంలో డా:వి ప్రసాద్, లీగల్ ఎక్స్పర్ట్ చల్ల దానయ్య నాయుడు, ఎస్ శిరీష, గైకనాలజిస్ట్ జై గణేష్, ఏపీపీ వంశీధర్ హెల్త్ ఎడ్యుకేటర్ ఎం నాగమణి వై విజయభాస్కర్ హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారారని ఒక కుటుంబంపై దాడి





### : ఇంటిని పాక్షికంగా ధ్వంసం చేసిన అధికార పార్టీ నాయకులు

పెంటపాడు,మేజర్‌న్యూస్:రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. సమర్థిస్తే ఒక సమస్య విభదిస్తే మరో సమస్య అన్నట్లుగా తయారైంది. రాజకీయాలు తెలిసినప్పటినుండి ఉపముఖ్యమంత్రికొట్టు సత్యనారాయణకు తోడ్పడిన గంధం సత్యనారాయణ లక్ష్మీ సుగుణ కుటుంబ సభ్యులు ఈ మధ్యకాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ తెలుగుదేశం పార్టీ నేతలకు దగ్గరగా ఉన్నందున తమపై తమ కుటుంబీకులపై కొట్టు సత్యనారాయణ అనుచరులు దాడి చేశారంటూ వాపోయాడు. ఆ కుటుంబ యజమాని సత్యనారాయణ. ఉప్పాకపాడు కు చెందిన మాకా బాలాజీ యాతం మారయ్య , మాకా రాధాకృష్ణ వేణి, తుమ్మూరి వీర వెంకట సార్ సర్ప వేణి లతో కలిపి 15 మంది కిరాయి రౌడీలు జెసిపి తో టాటా ఏసీ లో వచ్చారని వారి కుటుంబం పై దాడి చేశారని సత్యనారాయణ వాపోయాడు. ఏవైనా పాత గొడవలు ఉంటే వేరే విధంగా చూసుకోవాలి ఇంటి మీదకు వచ్చి కుటుంబ సభ్యులను బెదిరించి కొట్టి గోడలను కోల్చడం ఎంతవరకు సబబు అని గ్రామస్తులు అంటున్నారు. పోలీసుల రాకతో రాడ్లు గుణపాలు అక్కడే పారవేసి జెసిపి అని వదిలిపెట్టి పరారైనట్లు కుటుంబ పెద్ద సత్యనారాయణ తెలియజేశారు. వారికి అధికార పార్టీకి చెందిన ఒక ముఖ్య ప్రతినిధి రక్షణ కల్పించినట్లు సమాచారం. లక్ష్మీ సుగుణ మాట్లాడుతూ రేషన్ బియ్యం తిని బతుకుతున్న మాకు నాలుగు ఎకరాల పొలం ఉంది అయినా పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో గుట్టుగా ఉంటున్నామని, పలువురు నాయకులు మాపై ఉన్న అభిమానంతో ఇంటికి వచ్చి మాకు సహకరించమన్నారని అందుకు వారికి సహకరిస్తే ఈ విధమైన ఫలితం కనపడిందని వాపోయింది.

## స్నేహం కోసం..లండన్ నుంచి ఎండల్లోకి..!




**దెందులూరు,మేజర్‌న్యూస్ :** స్నేహం కోసం లండన్ నుంచి ఎండల్లోకి వచ్చి తన మిత్రుడి పట్ల ఉన్న ప్రేమను ఎన్నారై ముప్పుడి సుశీల్ కుమార్ చాటుకున్నారు.దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, ఎన్నారై ముప్పుడి సుశీల్ కుమార్ లండన్ లో మిత్రులు. రెండవసారి దెందులూరు ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన మిత్రుడు అబ్బయ్య చౌదరికి తన సంఘీభావం ప్రకటించాలి, ప్రచారంలో కలవాలి, చూడాలి అనే తపనతో ఏకంగా లండన్ నుంచి నేరుగా దెందులూరు నియోజకవర్గం కలకూరు పెదయగనమిల్లి గ్రామానికి వచ్చారు. మంగళవారం ఏలూరు రూరల్ మండలం పెదయాగినమిల్లి, కలకుర్రు గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో ఒక్కసారిగాఅబ్బయ్య చౌదరి ఎదుట సుశీల్ కుమార్ ప్రత్యక్షం కాగానే ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.తన మిత్రుడు లండన్‌లో ఉండాల్సిన సమయంలో తన ప్రచారంలో కనబడటంతో ఎమ్మెల్యే ఎంతో సంతోషపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నారై సుశీల్ కుమార్ మాట్లాడుతూ అబ్బయ్య చౌదరి అంటే తనకు ఎంతో ఇష్టమని,లండన్లోతామిద్దరం మంచి మిత్రులమని అన్నారు.ఎన్నికల అయ్యేవరకు అబ్బయ్య చౌదరితోనే ఉంటానని అన్నారు.

## అగ్నికి ఆహుతైన ఐషర్ వ్యాన్



పెంటపాడు, మేజర్ న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణం జువ్వలపాలెం రోడ్డుపై ఐసర్ వ్యాన్ లో ఒక్కసారి మంటలు చెలరేగాయి. తణుకు మండలం బీ.కొండేపాడు బియ్యం లోడు దింపుకొని తాడేపల్లిగూడెం వస్తుండగా జువ్వలపాలెం వద్ద ఒక్కసారిగా బ్యాటరీ నుంచి మంటలు వ్యాపించి దగ్ధమైన ఐషర్ వ్యాన్. బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ అయ్యి ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో వ్యాన్ నుంచి కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్న వ్యాన్ డ్రైవర్ మదీన్, క్లీనర్ వాహన యజమాని వెంకటేశ్వరరావుకు అగ్నిమాపకశ కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని అదుపు చేశారు. ఏ విధమైన ప్రాణహాని లేనప్పటికీని ఆస్తి నష్టం 10 లక్షల వరకు ఉంటుందని తెలియజేసిన వాహన యజమాని వెంకటేశ్వరరావు.

# రాష్ట్ర అభివృద్ధికి ఎన్డిఏ అభ్యర్థి డా.కామినేనిని గెలిపించండి



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** రాష్ట్రాభివృద్ధికి ఎన్డిఎ కూటమి బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని ఊటుకూరు , పొద్దుటూరు , వైవాక , వి రావిగుంట గ్రామాల్లో టిడిపి , జనసేన , బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమ అభివృద్ధిని కాంక్షించే డాక్టర్ కామినేనికి అసెంబ్లీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో మాజీ సీఎం చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు మద్దతిచ్చేందుకు ప్రజలు తమ ఓటును కమలం పువ్వు పై వేసి కామినేనిని గెలిపించాలని ఇంటింటా ఓటర్లకు సూపర్ సిక్స్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు , నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కొడాలి వినోద్ , పోసిన పాండురంగారావు , జనసేన నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు , బొంగు రవికుమార్ , దావు నాగరాజు, నానాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
బుధవారం
1 మే 2024


## స్మశాన వాటిక వద్ద పాక్షికంగా దగ్ధమైన ఐదు తాటాకుళ్ళు



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక 17 వ వార్డు కబేలా పుంతలోని స్మశాన వాటిక నుండి నిప్పురవ్వలు ఎగిసిపడి పక్కనే నివసిస్తున్న పూరి గుడిసెల మీదకు మంటలు ఎగిసి పడటంతో అక్కడ నివాసం ఉంటున్నటు వంటి మహిళలు వెంటనే గొర్రెల శ్రీధర్ కి సమాచారం తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న శ్రీధర్ ఎన్నికల ప్రచారంలో ఉన్నా ,ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేసి అక్కడికి వెళ్లి స్వయంగా మంటలు ఆర్పి ఆ కుటుంబీకుల మహిళలతో ధైర్యం చెప్పి ఎటువంటి ఇబ్బంది ఉన్నా సరే వెంటనే విషయం తనకు తెలియజేయమని శ్రీధర్ తెలియజేశారు. ఈ సంఘటనలో శ్రీధర్ తో పాటు వర్రీ అప్పారావు, పాల గణేష్, మిడతాని వాసు, కత్తుల మల్లిబాబు పలువురు ఫైర్ సిబ్బంది కి సహకరించారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**రానున్న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి ఓటెయ్యాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు అన్నారు. ఆచంట గ్రామం, కౌరు పాలెం, పోర , చింతలతోట, పెదపేటల్లో గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న పాల్గొని ఇంటి ఇంటికి తిరుగుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తాము వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నామంటూ రంగనాథ రాజుకు మద్దతు తెలిపారు. రాజకీయాలు, కులాలు, మతాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి మంచి చేసిన ప్రభుత్వాన్ని మరో మారు ఆదరించాలన్నారు. ప్రతి ఓటరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలి

**భీమవరం, మేజర్‌న్యూస్:**ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు .
మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఎన్నికల ప్రక్రియ, నియమ నిబంధనలను, ఎన్నికల కోడ్‌పై అభ్యర్థులకు, వారి ప్రతినిధులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు, ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల రాజ్ పాల్గొని అభ్యర్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ అభ్యర్థి ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని కోరారు. కోడ్ ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థులు రూ.40 లక్షలు, పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థులు రూ.95 లక్షలు వరకు ఖర్చు చేయవచ్చునని తెలిపారు. పోటీ చేసే ప్రతీ అభ్యర్థి తమ ఎన్నికల ఖర్చు వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల సమక్షంలో ఇవిఎంలను ర్యాండమైజేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని, మే 2న రెండో ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్, ఆబ్‌సెంటీ ఓటింగ్ ప్రక్రియలను వివరించారు. హెూమ్ ఓటింగ్‌కి ఇంటింటికీ వెళ్లేటప్పుడు అభ్యర్థుల ఏజెంట్లను కూడా అనుమతిస్తామని తెలిపారు. పోలింగ్ ఏజెంట్స్ తమతోపాటు తప్పనిసరిగా ఎపిక్ కార్డులను తీసుకురావాలని స్పష్టం చేశారు. పత్రికలు, టివిల్లో ఎన్నికల ప్రచార ప్రకటనలకు ఎంసిఎంసి నుంచి



తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పెయిడ్ న్యూస్‌ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని చెప్పారు. ప్రచారంలో వ్యక్తిగత దూషణలు చేయకూడదని, కించపరిచేలా మాట్లాడకూడదని అన్నారు. మే 11వ తేదీ సాయంత్రం నుంచీ నిబంధనలు మరింత కఠినంగా ఉంటాయని, ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు చేయబడుతుందని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ఉండకూడదని స్పష్టం చేశారు. ఎం.దీప, ఐఏఎస్, సాధారణ పరిశీలకులు. వీరు ఆచంట, పాలకొల్లు, నరసాపురం, భీమవరం నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారని, వీరు ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 08816-299633, మొబైల్ నెంబర్: 9182408687 లలో అందుబాటులో ఉంటారన్నారు. అలాగే ఎల్.నిర్మల రాజ్, ఐ.ఎ.ఎస్. సాధారణ పరిశీలకులు. వీరు తణుకు, తాడేపల్లిగూడెం, ఉండి నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా వ్యవహరిస్తారనీ, వీరు ల్యాండ్ లైన్ నెం.08816-299631, మొబైల్ నెంబర్:9182404268లలో అందుబాటులో ఉంటారన్నారు. ఏదైనా ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను, అర్జీలను రాజకీయ పార్టీలు, పోటీలో వున్న అభ్యర్థులు, సాధారణ ప్రజలు భీమవరం సూర్యనారాయణ పురం తమ్మిరాజు నగర్ కాస్మోపాలిటన్ క్లబ్ రూమ్ నంబర్.303 నందు ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన పరిశీలకులను ప్రభుత్వ పని దినాలలో ప్రతి రోజు ఉదయం10 గం.ల నుండి ఉదయం 11 గం.ల వరకు స్వయంగా కలిసి అందజేయవచ్చునన్నారు.
ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎం.దీప, ఎల్.నిర్మల రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే, చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఉల్లంఘనలపై సి-విజిల్ లేదా ఇతర మార్గాల ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ఏమైనా ఫిర్యాదులుంటే ఆర్ఓలకు గానీ లేదా నేరుగా తమకు గానీ ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేశారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయ భాస్కర్ రావు, కలెక్టరేట్ ఏవో పాపారావు, ఎలక్షన్ సూపరిండెంట్ సిహెచ్ దుర్గ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ ఎం.సన్యాసిరావు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖలో సర్వారాయుడు సేవలు ప్రశంసనీయం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** పోస్టల్ శాఖలో 37 ఏళ్ళ పాటు పోస్టల్ ఉద్యోగిగా, పోస్టల్ అసిస్టెంట్ గా వినుకొండ సర్వారాయుడు అందించిన సేవలు ప్రశంసనీయమని భీమవరం డివిజనల్ సీనియర్ సూపర్నెండెంట్ ఆఫ్ పోస్టాఫీస్ స్ ఎన్.వి. సత్యనారాయణ రాజు అన్నారు. పాలకొల్లు హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్టల్ అసిస్టెంట్ గా పనిచేసిన వినుకొండ సర్వారాయుడు మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో మంగళవారం రాత్రి జరిగిన పదవీ విరమణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోస్టల్ శాఖలో సర్వారాయుడు ఖాతాదారులకు ఉత్తమమైన సేవలందించి ఆయా గ్రామాల్లో ప్రజలు మన్ననలు పొందారన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన వినుకొండ సర్వారాయుడు హరిప్రియ దంపతులను పోస్టల్ శాఖ ఉన్నత ఉద్యోగులు, ఉద్యోగులు, సిబ్బంది, బంధువులు, మిత్రులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ డిప్యూటీ సూపర్నిం డెంట్ అల్లు సురేష్, ఏఎస్పీ సుబ్రహ్మణ్యం, పోస్టల్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లోయాదవ ఆత్మీయ సమావేశం



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండలం పరిధి పలు గ్రామాల్లో మంగళవారం యాదవ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈయాదవ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గోరు ముచ్చు గోపాల్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం సంబంధిత సమస్యలు తెలుసుకుని, జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా మీరందరూ సహకరించి గెలిపించాలని ప్రజలను కోరారు. మండలంలోని నెక్కలం గొల్లగూడెం,చిన్న ఆగిరిపల్లి శివారు గొల్లగూడెం,ఆగిరిపల్లి,ఎస్ ఏ పేట,శోభనాపురంసీతారాంపురం, పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లగనరసింహారావు, జిల్లా పార్టీ కార్యదర్శి మచ్చా హరి బాబు,జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, ఎంపీపీ గోళ్ళ అనూష ఇస్సాక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు టీ.పావనజ్యోతి సుజనాకుమారి,చిమట సీతారామయ్య,చింతపట్ల మాధవబాబు,నూజివీడు మీడియా కో కన్వీనర్ వాకా సక్కేశ్వరరావు,గుండ్ల హనుమంతురావు పాల్గొన్నారు.

## బీసీపై పార్టీ అధినేతపై జరిగిన దాడి అమానుషం

### ౹కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కమతం నిరీక్షణ రావు

**కైకలూరు, మేజర్‌న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిరీక్షణ రావు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం సదు%శీ% మండలంలో ఎన్నికల ప్రచారంలో ఉండగా విచ్చలవిడిగా రౌడీ మూకలు విచక్షణ రహితంగా దాడి చేయడం దారుణం అన్నారు. అంతేకాకుండా ప్రచార వాహనాన్ని తగలబెట్టడం రాళ్లతో కర్రలతో విధ్వంసం సృష్టించటం గమనారకమని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ అత్యధికంగా ఉన్న బీసీలు ఎదుగుదల ఇష్టం లేనివారు ఇలాంటి దాడులు చేస్తారని సమాజంలో హింసకు తావు లేదని ప్రజాస్వామ్యంలో ఇలాంటివి జరగటం అత్యంత బాధాకరం ఇలాంటి దాడులను సమాజంలోని అన్ని వర్గాల వారు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఈ సంఘటనపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసు పాదం, రాహుల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం పర్యటన

### హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన ఆళ్లనాని



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 1వ,తేదీ, బుధవారం ఏలూరు రాక సందర్భంగా హెలిపాడ్‌ను పర్యవేక్షణ చేస్తున్నమాజీఉపముఖ్యమంత్రిఆళ్లనాని,వై.ఎస్.ఆర్.సీపీ నాయకులు.


## భారీ మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారీ మెజారిటీ లక్ష్యంగా పని చెయ్యాలని, కష్టించి పని చేసే కార్యకర్తలను వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో గుర్తించి సముచిత స్థానంతో పార్టీ గౌరవిస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. శ్రీరామ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో పరసా శశిధర్ నాయకత్వంలో 49 డివిజన్ లో 50 మంది తెలుగుదేశం పార్టీ ని వీడి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆళ్ల నాని సమక్షంలో చేరారు. పార్టీ లో చేరిన వారిని పార్టీ ఖండువాలు కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించి గెలుపే లక్ష్యం గా పని చెయ్యాలని, పనిచేసే వారికీ గుర్తింపు ఉంటుందని ఆళ్ల నాని అన్నారు. ఈ కార్యక్రమం లో చౌటపల్లి సుధాకర్, చౌటపల్లి శివ, కటారి నవీన్, కొత్తపల్లి వెంకటరావు, పరిసిపోగు జాన్, దుర్గారావు, మనోజ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ టిడిపి నేత పర్వతనేని శ్రీధర్ మరణం పార్టీకి తీరనిలోటు

### -మాజీ మంత్రి బిజెపి అభ్యర్థి డా.కామినేని



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,రాష్ట్ర పార్టీ నాయకులు పర్వతనేని శ్రీధర్ అకాల మరణం తీరనిలోటని బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్‌డిఏ కూటమి అభ్యర్థి డా.కామినేని ఎన్నికల ప్రచారం లింగాలగ్రామంలోపాల్గొని హఠాత్మ రణం పొందడం పార్టీ శ్రేణులను , మండల ప్రజలను దిగ్రాంతికి గురి చేసిందన్నారు. మూడు దశాబ్దాలుగా టిడిపి అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన శ్రీధర్ మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. శ్రీధర్ భౌతికకాయానికి టిడిపి నాయకులు చలసాని జగన్మోహన్ రావు , యేర్నేని కిషోర్ బాబు , కొడాలి వినోద్ , అడుసుమిల్లి రాము , కృష్ణజిల్లా స్థాయి నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కాంగ్రెస్ కార్యకర్తలపై వైసీపీ దాడికి

### ఎమ్మెల్యే అభ్యర్థి ఆలపాటి నిరసన



**పెదవేగి,మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని వైసీపీ నాయకులకు తెలిసిపోయింది. దీంతో ప్రత్యుర్థులను భయపెట్టి,ఎన్నికల్లో గెలవాలనే లక్ష్యంతో దాడులకు తెగబడుతున్నారు. ప్రచారాన్ని ముగించుకుని వెళ్తున్న మాపై దాడికి తెగబడింది కాక తిరిగి మాపైనేకేసులు పెట్టించాలని చూశారని దెందులూరు నియోజకవర్గం కాంగ్రెస్పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి ఆగ్రహం వ్యక్తంచేశారు.సోమవారంరాత్రి దెందులూరు మండలం గంగన్నగూడెం దగ్గర వైసీపీ వర్గీయులు చేసిన దాడి ఘటనపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటమి భయం వెంటాడుతున్న వైసీపీ అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి విచక్షణ కోల్పోయి, అనుచరులను దాడులకు పురిగొల్పుతున్నాడని ఆరోపించారు. రహదారిపై అడ్డుగా నిలిచి, మా కార్లకు ఉన్న పార్టీ జెండాలను లాగేయడంతోపాటు కార్లను ధ్వంసం చేసి, అందులో ఉన్నమహిళలపైకూడా దాడికి తెగబడడం విషసంస్కృతికి తార్కాణంగా ఆయన పేర్కొన్నారు. ఇంత జరుగుతున్న అక్కడే ఉన్న పోలీసులు తమకుసంబంధం లేదన్నట్లుగా చోద్యం చూడడం విడ్డూరంగా ఉందని, ఇలాంటి సంస్కృతి గతంలో ఎన్నడూలేదని, వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి కడప ఫ్యాక్షనిజాన్ని ప్రశాంతమైన దెందులూరుకు తీసుకొచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇదిలాగే కొనసాగితే పల్లెలుపగలు, ప్రతీకారాలతో రగిలిపోయే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. పోలీసులు ఉన్నది రక్షణ కల్పించడానికే తప్ప దాడులు చేసే అధికార పార్టీకి వత్తాసు పలకడానికి కాదని, దీనిపై కలెక్టర్కు ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు, చింతమనేని ప్రభాకర్ రౌడీ అని ఒకటికి పదిసార్లు నోరుపారేసుకునే అబ్బయ్య చౌదరి ఇప్పుడు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ప్రచారంలో పాల్గొన్నారనివీరంపాలేనికి చెందిన వ్యక్తులపై దాడి చేయించారు. ఇప్పుడు మా ప్రచారాన్ని అడ్డుకోవడానికి దాడులకు తెరతీశాడని అలపాటి అబ్బయ్యచౌదరిపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

# అవ్వా తాతలను అష్టకష్టాల పాల్జేశారు




**పెనుగొండ,మేజర్‌న్యూస్:**సజావుగా సాగుతున్న ఫించన్ల పంపిణీకి చంద్రబాబు, వారి కూటమి నాయకులు అడ్డంకులు కల్పించి అవ్వాతాతలను అష్టకష్టాలకు గురి చేసారని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు విమర్శించారు. మంగళ వారం పెనుగొండ లో రామచంద్రరావు పేట, జవ్వాది వారి వీధి, ఘంటసాల వారి వీధిల్లో శ్రీరంగనాథరాజు, ఉమాబాలలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఆది నుంచి వలంటీర్లపై అక్కసు పెంచుకొన్న చంద్రబాబు, ఎన్నికల వచ్చిన తరుణంలో వారి కక్ష సాధింపు చర్యలకు పాల్పడి, అనుచరుల ద్వారా పిర్యాదు చేసి అవ్వాతాతలకు కష్టాలు కొని తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాకుండా, మోసపూర్తి దుష్ప్రచారంతో ప్రజలను మభ్య పెట్టడానికి చంద్రబాబు ప్రయతిస్తున్నారని మోసపోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను,పోదూరి రామయ్య, పంచాయతీ సభ్యులు పిల్లి చాముండేశ్వరరావు, దొమ్మేటి దేవి రాజేష్, పూతినీ డి శ్రీను, చేవూరి శ్రీదేవి శ్రీను, పార్టీ నాయకులు చాట్రాది గణేష్, ఉమర్ అలీషా, గుడాల ఏసు, పోడూరి అప్పాజీ, కాపిశెట్టి మణికంఠ, బళ్ల బాబీ, చెవ్వేటి రాజు, గుడాల దుర్గారావు, గంగోలు మురళీ, మేడపాటి సురేష్ రెడ్డిలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత ముఖ్యమంత్రి గా చేస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కోడలు నాగ సాహితి అన్నారు. మంగళ వారం భట్లమగుటూరు లో పితాని సత్యనారాయణ గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను మహిళా ఓటర్లకు వివరిస్తూ ముందుకు సాగారు ఐదు ఏళ్ల పాలనలో జగన్ రెడ్డి పేదప్రజలను కష్టాలపాలు చేశారానిన్నారు. తెలుగుదేశం అభ్యర్థి పితాని సత్యనారాయణకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఇంటింటా ప్రచారంలో ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఆచంట కూటమి అభ్యర్థి పితాని సత్యనారాయణ నరసాపురం బిజెపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసరావు వర్మ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. దళితులు ఏ ఒక్కరూ జగన్ రెడ్డిని విశ్వసించే పరిస్థితి లేదని రాబోయే రోజుల్లో ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరించి ఎస్సీ ఎస్టీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పన చేసే దిశగా పితాని సత్యనారాయణ అభివృద్ధి పరుస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షురాలు గోసాల సుజాత, కటికల రత్నాబాయి, గోసాల ఉషారాణి, జక్కం చెట్టి సత్యవతి, శ్రీరాముల అచ్యుతాంబ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా శ్రీ సరస్వతి విద్యానికేతన్ మాదాస్ సత్యనారాయణ



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం వాడవల్లి గ్రామానికి చెందిన మాదాసు సత్యనారాయణ ( మాస్టారు) స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఎన్నికల అధికారి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. కైకలూరు బస్టాండ్ దగ్గర వర్ష లాడ్జ్ నందు మీడియా సమావేశం నిర్వహించారు. మా దాస్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉప్పరగూడెం గ్రామంలో శ్రీ సరస్వతి విద్యానికేతన్ స్థాపించి నేటికీ 33 ఏళ్లుగా అనేక మందికి విద్యా సేవలు అందించాలని విద్యా బోధన కాలంలో అనేక పదవులు అలంకరించి పలువురి ప్రశంస పత్రాలు అందుకున్నాను అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో అప్పటి కలెక్టర్స్ బిఆర్ మీనా మరియు, నవీన్ మిట్టల్ చే అవార్డులు స్వీకరించినని తెలిపారు. ప్రస్తుత రాజకీయాల పరిస్థితుల్లో ప్రధానంగా యువతను తమ స్వార్థాలకు వాడుకుంటున్న రాజకీయ నాయకుల తీరు నాకు బాధ కలిగించింది, నా వంతు సహకారం ప్రజలకు అవగాహన కలిగించి ఓటు అనేది మన హక్కు విజ్ఞత విలువలు కలిగిన వ్యక్తికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె దావూద్, ఎస్.కె కరీం తదితరులు పాల్గొన్నారు.

## కుక్కునూరులో కాంగ్రెస్ రోడ్ షో

### హాజరైన ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య



కుక్కునూరు,మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జి రాజులు ఆధ్వర్యంలో మండల పరిధిలోని వేలేరు నుండి దాచారం వరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కావురి లావణ్య మాట్లాడుతూ కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో పోలవరం నిర్వాసితులను గత ప్రభుత్వాలు గాలికి వదిలేసాయని,నిర్వాసితుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షలు ఇస్తానని చెప్పిన వైఎస్ఆర్ సిపి కనీసం వారికి పది పైసలు కూడా ఇవ్వలేదని ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటి పడి డిపోయిందని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిర్వాసితులను ఆదుకుంటామని, అలాగే కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో 9గ్యారెంటీలను అధికారంలోకి రాగానే వెంటనే అమలు చేస్తామని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి దువ్వెల సృజన వద్దే రఘు బాణాల వీరాచారి వరుస నాగేశ్వరరావు సిపిఎం పార్టీ నాయకులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు మహబూబ్ పాషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష ఫ్లెక్సీలు సీజ్ చేసిన పోలీసులు



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆలపాడు చెక్పోస్ట్ దగ్గర వివిధ పార్టీలకు సంబంధించిన లక్ష ఫ్లెక్సీలను సీజ్ చేశారు. వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్నారని వాటిని స్వాధీనపరచుకుని కేసు నమోదు చేశామని రూరల్ ఎస్సై తెలిపారు.